

తెలంగాణ భవన్‌లోని ఆచార్య కొత్తపల్లి జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్, తదితరులు

శంషాబాద్ మండలం, మల్కారం గ్రామంలో ప్రొ.జయశంకర్ జయంతి వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు



శంషాబాద్ ఎంపీడీవో కార్యాలయం వద్ద ..

తెలంగాణ ఉద్యమ కిరీటం ప్రొ.జయశంకర్

పలు ప్రాంతాల్లో ఘనంగా జయంతి వేడుకలు

వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరిగిన ప్రొ.జయశంకర్‌సార్ జయంతి వేడుకల్లో రిజిస్ట్రార్ డా. రఘురామిరెడ్డి, తదితరులు

వ్యవసాయ యూనివర్సిటీ, ఆగస్టు 6 : తెలంగాణ ప్రజల ఆకాంక్ష కోసం నిరంతరం కృషి చేసిన తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొ.జయశంకర్ సార్ అని, ఆయన ఆశయాలను కొనసాగించినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అని ప్రొ. జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డా. రఘురామి రెడ్డి అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా , రాజేంద్రనగర్ వర్సిటీ ఆవరణలో సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనకు అలుపెరగని పోరాటం చేసిన స్ఫూర్తి ప్ర దాత జయశంకర్ సార్ అని అన్నారు. విద్యావేత్తగా ఎదిగి ఆర్థిక శాస్త్రంలో పీహెచ్‌డీ పట్టాపొందారని, కాకతీయ విశ్వవిద్యాలయంలో రిజిస్ట్రార్‌గా పనిచేస్తూ , రాష్ట్ర ప్రజలను ప్రత్యక్ష, పరోక్షంగా చైతన్యం చేశారని గుర్తు చేశారు. ఆయన పేరున గల విశ్వవిద్యాలయం లో మనం పనిచేయడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యాన కళాశాలలో ....

కొండాలక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ కళాశాలలో మంగళవారం ప్రొ. జయశంకర్ సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల అసోసియేట్ డీన్ డా. ప్రశాంత్ , డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్ డా. విజయ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ సార్ చిత్రపటానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ.. ఆయన జీవిత కాలమం తా ప్రత్యేక తెలంగాణ కోసం అలుపెరగని పోరాటం చేశారని గుర్తుచేశారు. విద్యావేత్తగా అనేక ఉన్నత పదవులు కొనసాగిస్తూనే అటు విద్యార్థులను , ఇటు నేతలను, ప్రజలను నిరంతరం మేలుకొల్పారని గుర్తుచేశా రు. 1952లో నాన్‌ముల్కీ ఉద్యమంలో విద్యార్థి దశలోనే చురుకుగా పాల్గొని, 1969లో జరిగిన తెలంగాణ మ హోన్నత పోరాటం, మలివిడత ఉద్యమంలో ఆ యన ప్రత్యక్ష, పరోక్షంగా ప్రజలను నిరంతరం మేల్కొ ల్పారన్నారు. కార్యక్రమంలో డా. కళాధర్ బాబు, డా. నాగహర్షిత, అశ్విన్‌కుమార్, శ్రీనివాస్, మమత, సం తోషిని, లావణ్య, సతీశ్, రామకృష్ణ, తులసీ, శ్రీరాములు , సిబ్బంది పాల్గొన్నారు.

శంషాబాద్ పట్టణంలో..

శంషాబాద్ రూరల్ : తెలంగాణ వాదానికి అసలు సిసలైన సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దిద్యాల శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం జయశంకర్ సార్ జయంతి వేడుకలు శంషాబాద్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. జయశంకర్ సార్‌ను స్ఫూర్తిగా తీసుకొని మాజీ సీఎం కేసీఆర్ ఉద్యమాన్ని ప్రారంభించి రాష్ట్రాన్ని సాధించినట్లు తెలిపారు. సాధించిన తెలంగాణలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు అన్యాయం చేస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో మల్కారం సహకార సంఘం చైర్మన్ సతీశ్, రాష్ట్ర మా జీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు చిలకమర్రి నర్సింహా, మండల ప్రధాన కార్యదర్శి మోహన్‌రావు, కో-ఆప్షన్ సభ్యుడు గౌస్‌పాషా, శంకర్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు రాజశేఖర్‌గౌడ్, చిన్నగండు రాజేందర్, వెంకట్‌రెడ్డి, రాచమల్ల రమేశ్, హన్మంతు, నీరటి రాజు, శ్రీశైలం, అమరేందర్, కృష్ణ, లక్ష్మణ్, మధు చారి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మల్కారం గ్రామానికి చెంది న మాజీ వార్డు సభ్యుడు వడ్డె సుధాకర్ కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు.

ఎంపీడీవో కార్యాలయం వద్ద..

మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీడీవో మున్నీ ఆధ్వర్యంలో జయశంకర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మండల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ పోలీస్ అకాడమీలో ..

బండ్లగూడ : తెలంగాణ పోలీస్ అకాడమీలో ప్రొఫెసర్ కొత్తపల్లి జయ శంకర్ జయంతి సందర్భంగా పోలీసులు ఆయన చిత్రపటానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ డి.మురళీధర్ మాట్లాడుతూ.. ప్రొఫెసర్ జయశంకర్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, నర్మద, అసిస్టెంట్ డైరెక్టర్లు సుదర్శన్, ప్రసాద్, వేణుగోపాల్‌రెడ్డి, రమణ, భూపాల్, శ్రీనివాస్, శ్రీదేవి, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ భవన్‌లో..

వెంగళరావునగర్ : తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమస్ఫూర్తి ప్రదాత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా మంగళవారం తెలంగాణ భవన్‌లోని జయశంకర్‌సార్ విగ్రహానికి జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమం లో బీఆర్ఎస్ నాయకులు రాజు, శంకర్, మురికొండ వెంకటేశ్, విక్కీ, వినయ్, ఆనంద్, కొమ్ము విజయ్ కుమార్, అజయ్‌కుమార్, యూసుఫ్, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన మల్కారం గ్రామానికి చెందిన సుధాకర్

ఉద్యాన కళాశాలలో జరిగిన జయంతి వేడుకల్లో డా. ప్రశాంత్, డా.విజయ, తదితరులు

తెలంగాణ పోలీస్ అకాడమీలో ప్రొఫెసర్ జయశంకర్‌కు నివాళులర్పించిన పోలీసులు

ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌తో సీఎం సహాయనిధి చెక్కులు అందుకున్న లబ్ధిదారులు

'జూబ్లీహిల్స్' అభివృద్ధే లక్ష్యం

ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్

ఎర్రగడ్డ, ఆగస్టు 6: జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా ముందుకు తీసుకువెళ్లడానికి గత పదేండ్లుగా కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. జూబ్లీహిల్స్‌ను మరింత అభివృద్ధి పర్చడానికి ప్రజలు, పార్టీ శ్రేణులతో కలిసి కృషి చేస్తున్నానని అన్నారు. బోరబండ డివిజన్‌కు చెందిన 18 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన మంగళవారం పంపిణీ చేశారు. డివిజన్‌లోని మధురానగర్ బస్తీలో జరిగిన ఈ కార్యక్రమంలో గోపీనాథ్ మాట్లాడుతూ.. గతంలో బోరబండలోని చాలా ప్రాంతాలు కనీస వసతులకు నోచుకోలేదని.. పరిస్థితిని అర్థం చేసుకుని నిధుల కేటాయింపులో పెద్దపీట వేయడంతో పదేండ్లలో డివిజన్ రూపురేఖలు మారిన విషయా న్ని మనం చూస్తున్నామని పేర్కొన్నారు. అర్హులైన పేద కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందేలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణమోహన్,నాయకులు విజయ కుమార్, ఆనంద్‌కుమార్, బా బానాయక్, యూసుఫ్, అబ్బు, మధు, డేవిడ్, లడ్డు, ఇర్ఫాన్, శివ, దేవమణి, జేఎల్ మేరి, అజయ, సూర్యకళ, చంద్రకళ, భాగ్యశ్రీ, సహస్ర, సుమిత్ర, సుల్తానా, పల్లవి పాల్గొన్నారు.

ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి

మణికొండలో మొక్కలు నాటుతున్న నీడీఎంఏ గౌతమ్, మున్సిపల్ అధికారులు

మణికొండ, ఆగస్టు 6: ప్రజలు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా వర్షంనీరు వృథా కాకుండా భూమిలో ఇంకుతాయని కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పీవీ గౌతమ్ అన్నారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమానికి రీజనల్ డైరెక్టర్(ఆర్‌డీఎంఏ) శ్రీనివాసరావుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మణికొండ మున్సిపాలిటీలోని 13వ వార్డు మర్రిచెట్టు వద్ద అభినందన కన్‌స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో ఇంకుడు గుంతల ఏర్పాటు కార్యక్రమాన్ని నిర్వహించారు. చైర్ పర్సన్ కస్తూరి నరేందర్‌తో కలిసి వారు ప్రాంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. వర్షం నీరు వృథాగా పోకుండా ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలను తప్పనిసరిగా నిర్మించుకోవాలన్నారు. నీరు అధికంగా చేరే ప్రాంతాలను గుర్తించి అక్కడే ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనంతరం మణికొండ మున్సిపాలిటీ నూతన భవనం వద్ద మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, కమిషనర్ ప్రదీప్‌కుమార్, మేనేజర్ శ్రీధర్, అధికారులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనిచేయాలి

మైలార్‌దేవ్‌పల్లి, ఆగస్టు 6: సర్కిల్ పరిధిలో మంచినీటి సరఫరా, డ్రైనేజీ సమస్యలతో ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా పని చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ జలమండలి అధికారులకు సూచించారు. మంగళవారం ఇటీవల రాజేంద్రనగర్ జలమండలి డివిజన్ జనరల్ మేనేజర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన సాయిలక్ష్మి, డిప్యూటీ జనరల్ మేనేజర్ జోహర్, మేనేజర్ శ్రావ్యరెడ్డి, సాజిద్ అలీ, వర్క్ ఇన్‌స్పెక్టర్ జావిద్, అక్తర్‌లు ఎమ్మెల్యేను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

హిమాయత్‌నగర్: పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతని అంబర్‌పేట సర్కిల్-16 డీసీ మారుతీ దివాకర్, ఏఎంహెచ్‌వో డాక్టర్ హేమలత, కార్పొరేటర్ మహాలక్ష్మి అన్నారు. మంగళవారం హైదర్‌గూడ ముత్యాల్‌బాగ్‌లోని సెయింట్ ఫీటర్స్ ప్రభుత్వ స్కూల్ సమీపంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం జరిగింది. పరిసర ప్రాంతాల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించారు.

పెరుగుతున్న డెంగ్యూ కేసులు..

వెంగళరావునగర్, ఆగస్టు 6: రోడ్లపై చెత్త పేరుకుపోవడంతో అపరిశుభ్ర వాతావరణంతో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. వ్యర్థాలతో దోమలు వృద్ధిచెంది డెంగ్యూ, మలేరి యా వంటి విషజ్వరాలు పెరుగుతున్నాయి. ఇటీవల యూసుఫ్‌గూడ, జూబ్లీహిల్స్ సర్కిళ్లలో పెద్ద ఎత్తున డెంగ్యూ కేసులు నమోదయ్యాయి.

యూసుఫ్‌గూడ సర్కిల్‌లో..

మధురానగర్‌లో 16 డెంగ్యూ కేసులు, కార్మికనగర్‌లో 15, వెంకటగిరిలో 13, శ్రీరాంనగర్‌లో 12, శ్రీకృష్ణానగర్‌లో 11 కేసులు నమోదయ్యాయి. సర్కిల్‌లోని రాజీవ్‌నగర్, జవహర్‌నగర్, రహ్మత్‌నగర్ (102)లో 8 చొప్పున.. రహ్మత్‌నగర్ (99), ఎన్‌ఆర్‌ఆర్‌పురం సైట్-3 , నేతాజీ నగర్‌లలో 7చొప్పున, యూసుఫ్‌గూడ బస్తీ, యాదగిరినగర్, శ్రీరామ్‌నగర్‌లలో 6 చొప్పున, హబీబ్ ఫాతిమా నగర్‌లో 5 కేసులు, బ్రహ్మశంకర్ నగర్, లక్ష్మీనరసింహ నగర్, ప్రేమ్‌నగర్, బంజారానగర్, కళ్యాణ్‌నగర్ ఫేస్ -1 లలో 4 చొప్పున, స్వరాజ్‌నగర్, సౌత్ శంకర్‌లాల్‌నగర్, లక్ష్మీనగర్, వినాయక్ నగర్, ప్రవంతి నగర్, ఇంద్రానగర్, ఫాతిమా నగర్, వినాయక్‌రావు నగర్, పోలీస్ లైన్, ఎర్రగడ్డ లలో 3 చొప్పున కేసులు నమోదయ్యాయి.

జూబ్లీహిల్స్ సర్కిల్‌లో..

జూబ్లీహిల్స్ సర్కిల్ దేవరకొండ బస్తీలో 7 కేసులు, ప్రశాసన్‌నగర్‌లో 6 కేసులు నమోదయ్యాయి. ఇందిరానగర్, నందీనగర్, భోలానగర్‌లలో 5 చొప్పున , ఎన్‌బీబీ నగర్, వెంకటేశ్వరనగర్ కాలనీ, రోడ్ నంబర్-12, రోడ్ నంబర్-25, ఎమ్మెల్యే కాలనీలలో 4 చొప్పున, పారామౌంట్ కాలనీ, జహరానగర్, మినీ బృందావన్ కాలనీ, గురుబ్రహ్మనగర్, సమతా కాలనీ, శ్రీనగర్ కాలనీలలో 3 చొప్పున కేసులు నమోదయ్యాయి.

తల్లిపాలు బిడ్డకు ఎంతో మేలు

హిమాయత్‌నగర్, ఆగస్టు 6: తల్లిపాలు పుట్టిన బిడ్డ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని కార్పొరేటర్ మహాలక్ష్మి, నాంపల్లి ప్రాజెక్టు వెంకటస్వామి నగర్ సెక్టార్ సూపర్‌వైజర్ సునీతారెడ్డి అన్నారు. మంగళవారం నారాయణగూడలోని గాంధీకుటీర్ బస్తీలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తల్లిపాలు శిశువు జీర్ణవ్యవస్థను మెరుగుపరిచి రోగనిరోధక శక్తిని పెంచడంతో పాటు ఎదుగుదలకు ఎంతో దోహదపడతాయని తెలిపారు. బిడ్డ పుట్టినప్పటి నుంచి కనీసం ఆరు నెలల వరకు తల్లిపాలు పట్టించడం వల్ల పిల్లల మానసిక పెరుగుదలతోపాటు సంపూర్ణ ఆరోగ్యం ఉంటారని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఐలమ్మ, మంజుల, రేణుక, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

మెదడువాపు వ్యాధులు రాకుండా టీకాలు వేయించాలి

మైలార్‌దేవ్‌పల్లి, ఆగస్టు 6: చిన్నారులకు మెదడువాపు వ్యాధులు రాకుండా ఉండాలంటే తప్పనిసరిగా టీకాలు వేయించాలని డాక్టర్ వందన రాజన్ అన్నారు. మంగళవారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ నేతాజీనగర్ మైనార్టీ గురుకుల విద్యార్థులకు జేఈ వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తల్లిదండ్రులు తమ పిల్లలకు ప్రభుత్వం ఉచితంగా వేసే వ్యాక్సిన్‌ను విధిగా వేయించాలన్నారు. 10 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలకు మెదడు వ్యాపు వ్యాధులు రాకుండా టీకాలు వేయించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. వ్యాధులు సోకకుండా జేఈ వ్యా క్సిన్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నా రు. పీహెచ్ఎం గౌరీ, ఏఎన్ఎం లక్ష్మి, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

రోడ్డు సమస్యను పరిష్కరించాలని వినతి

వెంగళరావునగర్, ఆగస్టు 6: జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్‌లోని లోతట్టు ప్రాంతమైన బాలిరెడ్డినగర్‌లో భారీ వరదనీరు కారణంగా ముంపునకు గురవుతుందని కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ పేర్కొన్నారు. రోడ్డు మొత్తం వరదనీరు నిలవడంతో నడవడానికి కూడా కష్టసాధ్యంగా మారిందని వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం బల్దియా కమిషనర్ అమ్రపాలికి వినతిపత్రం అందజేశారు. ఈ విషయమై గతంలో జోనల్ కమిషనర్‌కు సైతం వినతిపత్రం ఇచ్చినప్పటికీ ఎలాంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ నూతన రోడ్డు నిర్మాణం చేపట్టాలని కమిషనర్‌ను కోరగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

బల్దియా కమిషనర్ అమ్రపాలికి వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్

9 నుంచి కేంద్ర ప్రభుత్వ తీరుపై నిరసనలు

హిమాయత్‌నగర్, ఆగస్టు 6: కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఈ నెల 9 నుంచి 14 వరకు జరిగే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్‌రాజ్, సీఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్, హెచ్ఎంఎస్ నేత రామారావు పిలుపునిచ్చారు. మంగళవారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో కార్మిక సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. దేశంలోని కార్మికవర్గం అనేక పోరాటాలు సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్‌కోడ్‌లను తీసుకువచ్చి కార్మికులకు కేంద్రం అన్యాయం చేసిందని ఆరోపించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కీలకమైన ప్రభుత్వరంగ సంస్థలను విధ్వంసం చేసే ప్రక్రియకు పూనుకుందని విమర్శించారు. కార్మికులు సంఘటితమై నిరసన కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు వెంకటేశ్, విలాస్, ఎంకే బోస్, శ్యాంకుమార్, లక్ష్మణ్, అష్టజ్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు

శంషాబాద్ రూరల్, ఆగస్టు 6 : అసైండ్ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే చఠిన చర్యలు తీసుకుంటామని శంషాబాద్ ఎంపీడీవో ఉషాకిరణ్ హెచ్చరించారు. మంగళవారం మండలంలోని శంకరాపూర్ గ్రామంలో అసైండ్ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నట్లు వచ్చిన సమాచారంతో వారు అక్కడికి వెళ్లి అక్రమ నిర్మాణ పనులను నిలిపివేయించారు. అక్కడ ఉన్నవారికి నోటీసులు అందజేశారు. నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లావణ్య, కారోబార్ ధనుంజయ్, తదితరులు ఉన్నారు.

ప్రతిచోట స్వచ్ఛదనాన్ని పెంపొందించాలి

వట్టినాగులపల్లిలో 'స్వచ్ఛదనం-పచ్చదనం'లో మొక్కలు నాటుతున్న డీఎంఏ వీపీ గౌతమ్, ఆర్‌డీఎంఏ శ్రీనివాస్, తదితరులు

మణికొండ, ఆగస్టు 6: పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజలు ఆరోగ్యంగా జీవించగలరని డీఎంఏ వీపీ గౌతమ్ అన్నారు. నార్సింగి మునిసిపాలిటీ పరిధిలో 'స్వచ్ఛదనం-పచ్చదనం' రెండవ రోజులో భాగంగా మంగళవారం ఆయన ఆర్‌డీఎంఏ శ్రీనివాస్‌తో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వట్టినాగులపల్లిలోని డంపింగ్ యార్డును సందర్శించడంతోపాటు మొక్కలునాటి నీరు పోశారు. అలాగే తాగునీటిలో శుద్ధి కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'స్వచ్ఛదనం-పచ్చదనం' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో పరిసరాల పరిశుభ్రతపై ప్రతివాదలో ప్రజలతో మమేకమై అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. వర్షాలు విస్తారంగా పడుతున్న నేపథ్యంలో ప్రతిచోట స్వచ్ఛదనాన్ని పెంపొందించడంతోపాటు పచ్చదనాన్ని కూడా చేపట్టాలన్నారు. బావితరాలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు మొక్కలు నాటడం ఎంతో ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ కమిషనర్ ప్రదీప్‌కుమార్, నార్సింగి మున్సిపాలిటీ కమిషనర్ ప్రవీణ్‌కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణశ్రీనివాస్, వైస్ చైర్మన్ గోపాల విజయ్‌బాబు, కౌన్సిలర్లు యాదమ్మ, రేఖాయాదగిరి, శివారెడ్డి, లక్ష్మిప్రవళిక, ఆది త్యరెడ్డి, సునీత, విజేత, లంకల పద్మ, కోఆప్షన్ సభ్యులు ప్రశాంత్‌యాదవ్, డీఈ నర్సింహారాజు, మేనేజర్ యోగేశ్, ఏఈ శ్రీనివాస్, ఆర్ఐ అఖిల్, అధికారులు పాల్గొన్నారు.

లంబాడీలపై సోయం బాబురావు చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

హిమాయత్‌నగర్, ఆగస్టు 6: లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించి ఎస్టీ వర్గీకరణ చేయాలని బీజేపీ నేత, మాజీ ఎంపీ సోయం బాబురావు చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసు కోవాలని మాజీ ఎంపీ రవీంద్రనాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇటీవల ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు నిచ్చిన నేపథ్యంలో సోయం బాబురావు చేసిన పై వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. బీజేపీ నాయకత్వం స్పందించకపోవడం శోచనీయ మన్నారు. సోయం బాబురావు చేసిన వ్యాఖ్యలు లంబాడీలకు రాజ్యాంగ పరంగా ఎంతో నష్టాన్ని కల్గించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్టీలకు సంబంధించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ఏనాడు స్పందించని సోయం బాబురావు..తన స్వార్థం కోసం ఇలాంటి మాటలు మాట్లాడుతున్నాడని ఆరోపించారు. సోయం బాబురావు తక్షణమే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు మురళీకృష్ణ నాయక్, మాణిక్ నాయక్, మణిక్‌బాబు, స్వామి పాల్గొన్నారు.

ఫలహారం బండి ఊరేగింపు నిర్వాహకులపై దాడి

వెంగళరావునగర్, ఆగస్టు 6 : ఫలహారం బండి ఊరేగింపు చేస్తున్న నిర్వాహకులపై దాడికి పాల్పడిన ఘటన మధురానగర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం..రహ్మత్ నగర్‌కు చెందిన జి.చంద్రహాస్ బోనాల సందర్భంగా పోచమ్మ గుడి నుంచి యాదగిరి నగర్ ఎల్లమ్మ ఆలయం వరకు ఫలహారం బండి ఊరేగింపునకు పోలీసుల అనుమతి తీసుకున్నాడు. యాదగిరినగర్ కమాన్ వద్దకు రాగానే కాంగ్రెస్ నాయకుడు నవీన్ యాదవ్ అనుచరులు శివ, నాగేంద్ర,అనిల్ మరో 20 మంది గుమిగూడి ఊరేగింపును ఆపారు. తన నాయకుడు నవీన్ యాదవ్ ఇంటి ముందు నుంచి ఊరేగింపు చేస్తారా అంటూ ఊరేగింపు వాహన డ్రైవర్ విశాల్‌ను కర్రలతో కొట్టి గాయపర్చారు. ఊరేగింపు నిర్వాహకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సమన్వయంతో పనులు చేపట్టాలి

వెంగళరావునగర్, ఆగస్టు 6: స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమంలో సమన్వయంతో పనులు చేపట్టాలని రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమంలో భాగంగా డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ శ్రీరాములు పాల్గొన్నారు.

సురక్షితమైన నీటినే తాగాలి

శంషాబాద్ రూరల్, ఆగస్టు 6 : సురక్షితమైన నీటినే తాగాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ తెలిపారు. 'స్వచ్ఛదనం- పచ్చదనం' కార్యక్రమంలో భాగంగా మంగళవారం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మొహిదీగార్డెన్‌తోపాటు వివిధ వార్డుల్లోని మంచినీటి ట్యాంకులను శుభ్రం చేయించారు. అనంతరం మెహిదీగార్డెన్స్‌లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా రోజువారీగా ఒక్కో కార్యక్రమాన్ని తీసుకొని ప్రజలందరు ఆరోగ్యంగా ఉండే విధంగా మున్సిపల్ ప్రజాప్రతినిధులు ,అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్, కమిషనర్ సుమన్‌రావు పాల్గొన్నారు.

జాతీయ జీవ వైవిధ్య చట్ట సవరణతో రైతులకు అన్యాయం

హిమాయత్‌నగర్, ఆగస్టు 6: కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా జాతీయ జీవ వైవిధ్య చట్టాన్ని సవరించి రైతులకు తీవ్ర అన్యాయం చేసిందని ఎన్‌బీ పీజీఆర్ మాజీ డైరెక్టర్ ప్రొఫెసర్ శరత్‌బాబు, వ్యవసాయ శాస్త్రవేత్త సోమమర్ల అన్నారు. మంగళవారం హిమాయత్‌నగర్‌లోని తేరాపంత్ భవన్‌లో రైతు శిక్షణ శిబిరం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా జీవ వైవిధ్యాన్ని పరిరక్షించుకునేందుకు కన్వెన్షన్ ఆ